**రిపోర్టర్లు కావలెను**

జనం కోసం నిరంతరం అక్షర సమరం చేసేందుకు దూసుకు వస్తున్న **'జర్నలిస్ట్ ఫైల్'** దినపత్రికకు ఏపీలో జిల్లా ప్రతినిధులుగా పనిచేయుటకు విలేకరులు కావలెను. తెలుగులో స్పష్టంగా మాట్లాడటం, ఆసక్తి, అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం ఉంటుంది.

సంప్రదించాల్సిన సెల్ నెం :
**9502535152, 7416812467**



బుధవారం 03.07.2024

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 32 సంచిక -148 www.journalistfile.com పేజీలు 4 వెల : రూ.5.00


## నేను ప్రగల్భాలు పలకను.. ఫలితాలు చూపిస్తాను



- **9 నెలల క్రితం మిస్సయిన అమ్మాయి కేసును 48 గంటల్లో ఛేదించాం**
- **ఎన్డీఏ ప్రభుత్వం ఆడపిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది**
- **డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**కాకినాడ ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆడపిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కాకినాడ కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, "ఇటీవల భీమవరంకి చెందిన తేజశ్విని కిడ్నాప్‌నకు గురైందని ఓ మహిళ నాకు ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశాం. పోలీసులు అద్భుతంగా పనిచేసి జమ్మూకశ్మీర్‌లో ఆ అమ్మాయి ఆచూకీ గుర్తించారు. 9 నెలల క్రితం మిస్సయిన అమ్మాయి కేసును 48 గంటల్లో ఛేదించారు. అక్కడి పోలీసుల సాయంతో వారిని విజయవాడ తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. . పోలీసులు 48 గంటలలో వాళ్ళను అద్భుతముగా పట్టుకున్నారు.. జమ్మూ కాశ్మీర్ లో ఆ అమ్మాయిని గుర్తించారు.. ఇటువంటి బాధలు ఐదేళ్లు పడ్డారు.. గతంలో ఇదే పోలీసు.. ఇదే ప్రభుత్వం.. గత ప్రభుత్వం లో 30 వేలు అమ్మాయిలు మిస్ అయ్యారు.. ఇంత మంది అమ్మాయిలు మిస్ అయితే మనం ఎందుకు ప్రత్యేక సెల్ పెట్టకూడదని క్యాబినెట్ లో ప్రస్తావిస్తామన్నారు. పోలీసులకి నిధులు కొరత ఉంది.. 9 నెలల క్రితం మాయమైన అమ్మాయి జాడ తెలుసుకున్న పోలీస్ వ్యవస్థకి ధన్యవాదాలు తెలిపారు అని డిప్యూటీ సీఎం. అయితే, ఒక అమ్మాయి మిస్ అయ్యి 24 గంటలు అయితే మరచిపో అంటారు.. నేను ప్రగల్బాలు పలకను.. ఫలితాలు చూపిస్తాను అని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు.

ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే ప్రభుత్వం తలచుకుంటే ఏం చేయగలదు అని నిరూపించడానికే. గత అయిదేళ్లలో ఎంత మంది ఆడపిల్లలు అదృశ్యమైనా అప్పటి ప్రభుత్వంలో కదలిక రాలేదు. ప్రస్తుత పాలనలో జరిగిన మార్పును ప్రజలు గమనించాలి. తల్లిదండ్రులు కూడా పిల్లల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. ఆడపిల్లల అదృశ్యంపైన పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసేలా చూస్తా. పోలీసుల సంఖ్యాబలం పెరగాల్సిన అవసరం ఉంది.

గత ప్రభుత్వం అడ్డగోలుగా నిధులు తీసుకుని పంచాయతీలకి ఇవ్వలేదని.. నిధుల కొరత ఉంది అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో సిబ్బంది కొరత ఉందన్నారు. కోరింగ ఫారెస్ట్ లో అరుదైన ఫిషింగ్ క్యాట్ గణన చేయాలి.. దేశంలో అన్ని రాష్ట్రాలకి ఏపీ తలమానికంగా ఉండాలి.. మడ అడవులను రక్షించుకోవాలి.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో ఏపీ ముందు ఉండాలి.. పంచాయతీలకు ఇన్ని సంవత్సరాలు నిధులు రాలేదు అని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాలో ఈ ఐదేళ్ల లో ఏడాదికి రూ. 1000కోట్లు పంచాయతీలకు రావాల్సి ఉంటుంది.. పిఠాపురంలో 40 పంచాయతీలలో నిధులు లేవు.. హోప్ ఐ ల్యాండ్ లో మడ అడవులను కాపాడుకుంటూ.. ఏకో టూరిజంతో ముందుకు వెళ్లాల్సి ఉంటుంది అని పవన్ తెలిపారు.

**త్వరలో ఉప్పాడ తీరాన్ని పరిశీలిస్తా..**

2 లో

# ప్రజల కోసమే పని చేద్దాం



- **ప్రజా సమస్యలు పరిష్కరించాలి.. పాలనలో మార్పు కనిపించాలి**
- **మంత్రులు, అధికారుల సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్ ):** ఇసుక, రోడ్లు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై సచివాలయంలో మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు వరుసగా సమీక్షలు నిర్వహించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు అనేక సమస్యల్లో ఉన్నారని, వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఇసుక లభ్యత, నూతన ఇసుక పాలసీపై ముఖ్యమంత్రి సమీక్షించారు. పాలనలో మార్పు స్పష్టంగా కనిపించేలా.. అధికారులు వేగంగా పని చేయాలని తేల్చిచెప్పారు. 2014 నుంచి 2019 వరకు ఇసుక సరఫరాలో అమలు చేసిన పాలసీలను, ఆ తరువాత వైసీపీ ప్రభుత్వం తెచ్చిన విధానాలను అధికారులు వివరించారు. 2016లో తెచ్చిన ఉచిత ఇసుక పాలసీ వల్ల వచ్చిన ఫలితాలు... తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం పాలసీలు మార్చడం వల్ల జరిగిన నష్టాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ విధానాలతో ఇసుక కొరత, ధరల భారంతో నిర్మాణ రంగం సంక్షోభాన్ని ఎదుర్కొందని అధికారులు తెలిపారు. ఇసుక క్వారీల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం, ప్రైవేటు వ్యక్తులు, ఏజెన్సీలకు ఇసుక క్వారీలను అప్పగించడంతో సరఫరా, అమ్మకాల్లో ఇబ్బందులు వచ్చాయన్నారు. సీసీ కెమెరాలు, జీపీఎస్ ట్రాకింగ్, ఆన్లైన్ విధానం సరిగా లేకపోవడం వల్ల అక్రమాలు జరిగాయని వివరించారు. ప్రైవేటు ఏజెన్సీలు ఎంత మేర తవ్వకాలు జరిపాయి, ఎంత మేర అమ్మకాలు జరిపాయనే విషయంలో కూడా ఎలాంటి పరిశీలన, పర్యవేక్షణ జరగలేదని వెల్లడించారు. తక్షణం నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుకను అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకోవాలని సీఎం.. అధికారులను ఆదేశించారు.

**రోడ్ల మరమ్మతులకు ప్రాధాన్యం..**

గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రోడ్లు దారుణంగా దెబ్బతిన్నాయని చంద్రబాబు విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో రోడ్లను బాగు చేయడం ఒక విధానం అయితే... తక్షణం ప్రజల కష్టాలు తీర్చేందుకు రహదారులపై గుంతలు పూడ్చడం, వెంటనే మరమ్మతులు చేయాల్సిన రోడ్లపై దృష్టి సారించాలని సూచించారు. ఎన్ని కిలోమీటర్ల మేర రోడ్లు.. ఏ మేర దెబ్బతిన్నాయి అనే విషయంలో సత్వరమే నివేదికలు సిద్ధం చేయాలన్నారు. రోడ్ల మరమ్మతులకు సంబంధించి సాంకేతికంగా అందుబాటులోకి వచ్చిన కొత్త విధానాలపై అధ్యయనం చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నప్పటికీ వెంటనే మరమ్మతులు చేయాల్సిన రోడ్లపై ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. ఆర్థిక సమస్యలు ఉన్నా... ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రోడ్ల మరమ్మతులకు ప్రాధాన్యం ఇస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

**ప్రజలపై నిత్యావసర సరకుల భారం తగ్గించాలి..**

నిత్యావసర సరకుల భారం తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిత్యావసర సరకుల ధరలపై వ్యవసాయ, మార్కెటింగ్, సివిల్ సప్లై శాఖల అధికారులు, మంత్రులతో సమీక్ష చేశారు. బియ్యం, కందిపప్పు, టమోటా, ఉల్లి ధరల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. డిమాండ్ కు సరిపడా సరఫరా లేక కంది పప్పు ధర అంతకంతకూ పెరుగుతోందని అధికారులు తెలిపారు. అలాగే టమోటా, ఉల్లిపాయల ధరలు ఒక్కోసారి అనూహ్యంగా పెరగడం వల్ల ప్రజలపై భారం పడుతోందని వెల్లడించారు. ధరల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణకు ఆయా సరుకుల దిగుమతుల కోసం అవసరమైన చోట కేంద్రంతో కూడా సంప్రదింపులు జరుపుదామని సీఎం అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 122 రైతుబజార్లు ఉన్నాయని అధికారులు చెప్పగా, నిర్వహణ సరిగా లేక వాటి ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశం నెరవేరడం లేదని చంద్రబాబు అన్నారు. మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్ధన్ రెడ్డి, కె.అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్తో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు సమీక్షల్లో పాల్గొన్నారు.

## విభజన సమస్యలపై చర్చించుకుంద

**రేవంత్ రెడ్డికి చంద్రబాబు లేఖ**



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాశారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల విభజన సమస్యల పరిష్కారానికి సమావేశం నిర్వహించాలని చంద్రబాబు ప్రతిపాదించారు. విభజన సమస్యలపై చర్చించుకోవాలని, పొరుగు రాష్ట్రాల మాదిరిగా పరస్పరం సహకరించుకోవాలని చంద్రబాబు అన్నారు. విభజన జరిగి 10 ఏళ్లు గడిచినా కొన్ని సమస్యలు పరిష్కారం కాలేదన్నారు చంద్రబాబు. ఈ నెల 6న ముఖాముఖి కలిసి కూర్చొని విభజన సమస్యలపై చర్చించుకుందామన్నారు.

## త్వరలో రైతుల ధాన్యం బకాయిలు తీరుస్తాం : మంత్రి నిమ్మల రామానాయుడు




**పాలకొల్లు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** త్వరలో రాష్ట్రంలోని రైతుల ధాన్యం బకాయిలు తీరుస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. మంగళవారం ఉదయం పాలకొల్లులోని ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రైతులకు జగన్ ప్రభుత్వం రూ. 1600 కోట్లు బకాయి ఉందని, దీనిని త్వరలో చంద్రబాబు తీరుస్తారని అన్నారు. జగన్ మార్కెటింగ్ శాఖ నుంచి రూ. 7 వేల కోట్లు అప్పులు తెచ్చి సంస్థను నిర్వీర్యం చేశారని చెప్పారు. చంద్రబాబు హామీ ఇచ్చిన మేరకు ఫించన్‌దారులకు తొలి ప్రాధాన్యత ఇచ్చారని, త్వరలో రైతుల బకాయిలు తీరుస్తామని మంత్రి అన్నారు. జగన్ గత 5 ఏళ్లుగా రాష్ట్రంలో రూ. 12 లక్షల కోట్లు అప్పులు తెచ్చి రాష్ట్ర ఖజానాను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రజలకు సోమవారం పండుగ దినం అయిందని, ఇందుకు సహకరించిన ఉద్యోగులకు మంత్రి నిమ్మల కృతజ్ఞతలు చెప్పారు. తొలిరోజు 95 శాతం పెన్షన్లు అందించినట్లు చెప్పారు.

2 లో

## విశాఖ సెంట్రల్ జైలును సందర్శించిన హోంమంత్రి అనిత



**విశాఖపట్నం ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత మంగళవారం విశాఖపట్టణంలోని సెంట్రల్ జైలును సందర్శించారు. అనంతరం అధికారులతో చర్చించిన మంత్రి.. మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 800 మంది ఖైదీల సామర్థ్యం ఉన్న విశాఖ సెంట్రల్ జైల్లో ఏకంగా 2000 మందిని ఉంచారన్నారు.

2లో

## తాటిపూడి రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసిన మంత్రి కొండపల్లి



**విజయనగరం ( జర్నలిస్ట్ ఫైల్ ) :** తాటిపూడి రిజర్వాయర్ నుంచి రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సాగునీటిని విడుదల చేశారు. మూడు మండలాల్లోని 15,365 ఎకరాలకు 11 కాలువల ద్వారా నీరు విడుదల చేశారు.

ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రిజర్వాయర్ ను అన్నివిధాలా అభివృద్ధి చేసి, శివారు భూములకు కూడా సాగునీరందించేందుకు కృషి చేస్తానని, ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టుకు అంతర్జాతీయ నిపుణులు



**పోలవరం ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై మళ్లీ ఫోకస్ పెడుతోంది. అందులో భాగంగా.. ప్రాజెక్టులో ఉన్న ఇబ్బందులను అధిగమించే ప్రయత్నాలు చేస్తోంది.. దీనికోసం విదేశీ నిపుణులను రంగంలోకి దింపింది.. ఇక, ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో విదేశీ నిపుణుల బృందం మూడో రోజైన నేడు కూడా వారి పర్యటన కొనసాగుతుంది.

ప్రాజెక్టు నిర్మాణంలో ఏర్పడుతున్న సాంకేతిక సమస్యలకు పరిష్కారం చూపేందుకు రెండు రోజుల నుంచి విదేశీ నిపుణుల బృందం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో పర్యటిస్తోంది. గత రెండు రోజులపాటు పోలవరం ప్రాజెక్టులోని కీలక నిర్మాణాలను పరిశీలించిన బృందం మూడవ రోజు ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో అంతర్జాతీయ నిపుణులబృందం మూడో రోజు డీ వాల్ నిర్మాణ ప్రాంతంలో సేకరించిన మట్టిని రాతిని పరిశీలించారు. మరిన్ని నమూనాల పరిశీలన అనంతరం జలవనరుల శాఖ అధికారులతో నిపుణుల బృందం చర్చించనుంది.

ఇక పోలవరం ప్రాజెక్టు పరిస్థితిని సమీక్షించేందుకు వచ్చిన అంతర్జాతీయ నిపుణులు అనేక అంశాలు ప్రస్తావించారు. వాటిపై అక్కడ ఉన్న కేంద్ర జలసంఘం నిపుణులు, అఫ్రి డిజైన్ సంస్థ ప్రతినిధులు, స్థానిక ఇంజినీరింగ్ అధికారులు, ఇతర సంస్థల ప్రతినిధులు ఇచ్చే సమాధానాలు వింటూ వారి అనుమానాలను నివృత్తి చేస్తూ ముందుకు సాగుతున్నారు.

అలాగే , ఈరోజు, రేపు ప్రాజెక్టు పనులకు సంబంధించి పలు వివరాలు సేకరించిన అనంతరం నిపుణుల బృందం తుది నివేదికను అందించనుంది. గత రెండు రోజులుగా ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాల్లో పర్యటించి ఎగువ , దిగువ కాపర్ డ్యాం, డి వాల్, పనులకు సంబంధించిన వివరాలు తెలుసుకున్న బృందం ఆయా పనులకు సంబంధించిన వివరాలను జల వనరుల శాఖ అధికారుల నుండి సేకరిస్తున్నారు.

**డయాఫ్రం వాల్ కు వచ్చిన ప్రమాదం ఏమీ లేదు**

%డయాఫ్రం వాల్ ను పరిశీలించిన

2 లో

## వైసీపీ ప్రభుత్వంలో ఉపాధ్యాయుల బదిలీల్లో భారీ అవినీతి



- **మా ప్రభుత్వంలో నిబంధనల ప్రకారం బదిలీలు చేపడతాం**
- **టీచర్ల బదిలీలల్లో ఎలాంటి అవినీతి జరగదు**
- **ఉపాధ్యాయుల బదిలీల్లో రాజకీయ జోక్యం ఉండకూడదు**

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** అమరావతిలో మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బార్ లో మంత్రి నారా లోకేష్...గత వైసీపీ ప్రభుత్వానికి, తమ ఎన్డీఏ ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాపై స్పష్టత ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో ఉపాధ్యాయుల బదిలీల్లో

2 లో

## నేను ప్రగల్భాలు పలకను.. ఫలితాలు చూపిస్తాను

(మొదటి పేజీ తరువాయి)

ఉప్పాడ తీరం కోతకు గురవుతున్న నేపథ్యంలో దాన్ని ఎలా రక్షించుకోవాలనే అంశంపై క్షేత్రస్థాయి పర్యటన చేస్తా. ఈ పర్యటన పూర్తయ్యేలా సహకరించాలని అక్కడి యువతను కోరుతున్నా. తీరం కోత గురించి నిపుణుల బృందం అధ్యయనం చేస్తుంది. ఎక్కువ మంది తెలుగు వాళ్లు విదేశాల్లో ప్రస్తుతం సీఈవోలుగా ఉన్నారు. మనదేశానికి, రాష్ట్రానికి సంబంధించిన యువత ప్రతిభను ఇక్కడే వినియోగించుకునేలా అవకాశాలు కల్పించాలి. శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలి" అని పవన్ కల్యాణ్ అన్నారు. ప్రభుత్వమంటే అల్లా ఉద్దీన్ అద్భుత ద్వీపము కాదు.. గత ప్రభుత్వం నిబంధనలు తుంగలో తొక్కేశారు.. ఏ నిధులు దేనికి కేటాయించాలో వాటికి గత ప్రభుత్వం కేటాయించలేదు.. ఈ ఐదేళ్లలో 20 లక్షలు ఉద్యోగాలు కల్పించాలనేది మా లక్ష్యం.. అగ్రికల్చర్ టూరిజం మరింత ముందుకు వెళ్ళాలి.. పోలీసులు, హోం గార్డులు సమస్య నా దృష్టిలో ఉంది అని పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

## త్వరలో రైతుల ధాన్యం బకాయిలు తీరుస్తాం మంత్రి నిమ్మల రామానాయుడు

(మొదటి పేజీ తరువాయి)

జగన్ దివ్యాంగులను మోసం చేశారని కనీసం తన హయాంలో వీరికి ఒక్క రూపాయి పెంచలేదని అన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు వాలంటీర్ల సర్వీస్ ప్రభుత్వం వాడుకుంటుందని అయితే ఏ రూపంలో అనేది త్వరలో తెలుస్తుందన్నారు. ఎన్నికల సమయంలో రాజీనామా చేసి ఒక పార్టీకి ప్రచారం చేసిన వాలంటీర్లను తిరిగి తీసుకునే పరిస్థితి లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పెచ్చెట్టి బాబు, జివి, మామిడి శెట్టి పెద్దిరాజు, కడలి గోపి, కోడి విజయ భాస్కర్, పెన్మెత్స గొట్టుముక్కల సూర్య నారాయణ రాజు, తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ ప్రభుత్వంలో ఉపాధ్యాయుల బదిలీల్లో భారీ అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

భారీ అవినీతి జరిగిందని మంత్రి లోకేష్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వ హయాంలో టీచర్ల బదిలీలల్లో ఎలాంటి అవినీతి జరగదని తేల్చి చెప్పారు. నిబంధనల ప్రకారం బదిలీలు చేపడతామని, ఈ బదిలీల అంశంలో తాను చెడ్డ పేరు తెచ్చుకోదల్చుకోలేదని ఉపాధ్యాయ సంఘాల నాయుకులతో అన్నారు. ఉపాధ్యాయుల బదిలీల్లో రాజకీయ జోక్యం ఉండకూడదని అన్నారు. అమరావతిలో నిర్వహించిన ప్రజాదర్బార్లో మంత్రి నారా లోకేష్ కు ఉపాధ్యాయ సంఘాలు కలిశాయి. ఎన్నికల కోడ్ నిలిచిన బదిలీ ఉత్తర్వుల అమలుకు చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు.

ప్రజాదర్బార్‌లో మంత్రి నారా లోకేష్‌ను క్యాబ్ డ్రైవర్లు కలిశారు. హైదరాబాద్‌లో తాము ఎదుర్కొనే సమస్యలు పరిష్కరించాలని, తెలంగాణ ప్రభుత్వ నిబంధనలపై లోకేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో తమ వాహనాలకు మళ్లీ లైఫ్ ట్యాక్స్ చెల్లించాలని అక్కడి అధికారులు చెబుతున్నారని మంత్రి దఅష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో ఏపీ వాహనాలపై అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారని డ్రైవర్లు తెలిపారు. ఈ నెల 6న రేవంత్‌తో చంద్రబాబు భేటీలో సమస్య పరిష్కరించాలని విన్నవించారు. హైదరాబాద్‌లో తమ వాహనాలకు కొంత కాలం వెసులుబాటు కల్పించాలని వినతి పత్రంలో కోరారు.

## అమరావతి రాజధానికి రూ.లక్ష విరాళం



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ):** విజయవాడ కృష్ణలంకకు చెందిన మోరి మహేష్ సచివాలయంలో సీఎం నారా చంద్రబాబు నాయుడును కలిసి అమరావతి రాజధానికి రూ.లక్ష విరాళంగా అందించారు. విరాళానికి సంబంధించిన చెక్కును మంగళవారం చంద్రబాబు నాయుడుకు అందించారు. ఈ సందర్భంగా మహేష్ ను సీఎం అభినందించారు

## ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధికి ప్రతీనెల సమీక్ష



**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ):** ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధికి ప్రతీనెల సమీక్షించి ప్రాధాన్యతల వారీగా లక్ష్యాలు నిర్ణయిస్తామని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... నెల రోజులలోపు నియోజకవర్గంలో చేపట్టాలనుకున్న పనులను గుర్తించామని.. సాగు నీటి కాలువల్లో పూడిక తీత పనులు చెయ్యాలని నిర్ణయించామన్నారు. కాల్వల్లో గుర్రపుడెక్క పెద్ద ఎత్తున పేరుకుపోయి ఉందన్నారు. గత ఐదేళ్ళలో ప్రభుత్వం కాల్వల గురించి పట్టించుకోలేదని విమర్శించారు. పూడిక తీత పనులకు గాను మొదటి క్యాబినెట్‌లోనే సీఎం ఆమోదించారని తెలిపారు.

గతంలో పెద్ద కాంట్రాక్టర్లు వచ్చి పనులు చేయకుండా చేశామని బిల్లులు తీసుకునేవారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు. రోడ్లపై గుంతలను తాత్కాలంగా పూడ్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్ణయించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. గుంటూరు ఛానల్ పొడిగింపునకు కూడా నిధులు బడ్జెట్ లో పెట్టాలని అడిగామన్నారు. ఛానల్‌ను పర్చూరు వరకు పొడగించాలంటే మొదటి నుంచి కాలువను వెడల్పు చేయాల్సి ఉందన్నారు. ఛానల్ పొడగింపునకు ఇప్పటికే ప్రతిపాదనలున్నాయని.. వాటి మేరకు బడ్జెట్‌లో నిధులు మంజూరుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పేర్కొన్నారు.

## పారదర్శకంగా , సులభతరంగా రెవెన్యూ సేవలు



- **రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్**

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ):** రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ గారు రిజిస్ట్రేషన్ శాఖ పై సచివాలయంలో తన చాంబరులో మంగళవారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి అనగాని మాట్లాడుతూ...రిజిస్ట్రేషన్ శాఖను సమూలంగా ప్రక్షాళన చేసి, ప్రజలకు అవసరమైన సేవలు సులభతరంగా, సత్వరమే అందే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, రిజిస్ట్రేషన్ శాఖ, ఐ. జి., రామకృష్ణ ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## గత ఏడాదిగా జీజీహెచ్‌లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు

- **గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్**



**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ):** ప్రభుత్వ ఆసుపత్రి లో గత ఏడాది నుంచి ఊహించని విధంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు.

సూపరింటెండెంట్ గా డాక్టర్ కిరణ్ కుమార్ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తి చేసిన సందర్భంగా పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది అభినందనలు తెలిపారు. రోగుల సహాయకుని తో కల్సి సూపరింటెండెంట్ కేక్ ను కట్ చేసారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ గోవిందా నాయక్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ జరగని విధంగా అభివృద్ధి జరిగిందన్నారు. ప్రభుత్వ వైద్యుల సంఘం కార్యదర్శి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ప్రతిరోజూ వార్డుల్లో తిరుగుతూ వైద్యులకు అవసరమైన సదుపాయాలను సమకూర్చడం లో ఎంతో బాధ్యతగా చేసారని కొనియాడారు. సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రి లో అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతం గా చేపట్టారని చెప్పారు.

ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఇప్పటి వరకు అయిదు కోట్ల తో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ముఖ్యంగా అడ్వాన్స్ ఐ సి యు ను పూర్తి హంగులతో ఆధునీకరించినట్లు ఆయన చెప్పారు. ప్రత్యేకంగా 11 ఓపి కేంద్రాలను ప్రారంభించామని రోగుల సహాయకుల కోసం రేకుల షెడ్డు నిర్మించామని అయన చెప్పారు.అయిదు కోట్ల లో రూపాయి దుర్వినియోగం కాకుండ అభివృద్ధి పనులను చేశామని అయన అన్నారు. మహాప్రస్థానం ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తీసుకుని వచ్చామని మృతదేహాలను వారి గమ్యస్థానాలకు చేర్చడం పై సంతోషం వ్యక్తం చేశారు. మహాప్రస్థానం ను పక్కా గా అమలు చేయడం వల్ల ప్రైవేట్ అంబులెన్స్ ల దందా ను నిలువరించగలిగామని అయన చెప్పారు. కార్డియాలజీ, న్యూరాలజి ఓపి ప్రతిరోజూ ఉండేవిధంగా చేశామని ఆయన చెప్పారు. దీనివల్ల రోగులకు ఎంతో సౌలభ్యంగా కలుగుతుందని అయన అన్నారు. రక్త నిధి కేంద్రాన్ని ఆపరేషన్ థియేటర్ కు అందుబాటులో ఉంచామని అయన అన్నారు. మూడు ఆపరేషన్ థియేటర్లను అందుబాటులో ఉంచామని ఆయన అన్నారు. క్లిష్టమైన ఆపరేషన్లు విజయవంతంగా చేయడం లో ప్రత్యేక శ్రద్ధ చూపట్టినట్లు అయన అన్నారు. కిడ్నీ , లివర్ ఆపరేషన్లు, కార్డియో దొరసిక ఆపరేషను చేశామని అయన అన్నారు. ఆసుపత్రి లో రోగుల దాహార్తిని తీర్చడానికి మంచి నీటి కూలర్లను ఏర్పాటు చేశామని అయన అన్నారు. నవ జాతా శిశువు కేంద్రాన్ని కూడా ఆధునీకరించినట్లు అయన చెప్పారు. ఆర్ ఎఫ్ ఐ డి ని అందుబాటులోకి తీసుకుని వచ్చామని అయన వివరించారు. మహిళలు, పురుషుల కోసం ప్రత్యేక ఈ సి జి ని , కాలిన గాయాల కోసం వచ్చిన వారికి ప్రత్యేక వార్డు ను కేటాయించనునట్లు ఆయన చెప్పారు. నాలుగు కోట్ల తో సి టి స్కాన్ ను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని ఆయన చెప్పారు. ఆసుపత్రి ఆవరణ లో పరిసరాలను పరిశుభ్రం గ ఉంచడం లో ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు ఆయన చెప్పారు. ఈ ఏడాది ప్రయాణంలో ప్రతి ఒక్కరు సహకరించినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## తుళ్లూరు స్టేషన్‌కు సీఐ ఉన్నట్టా ..లేనట్టా..!

- **మూడు రోజులుగా స్టేషన్ కు దూరంగా ఉంటున్నా తుళ్లూరు సిఐ.**
- **వివరణ ఇవ్వడానికి ముందుకు రాని ఉన్నతాధికారులు**
- **ఆ సీఐ మాకొద్దు బాబు అంటున్న రాజధాని రైతులు**
- **టీడీపీ రాష్ట్ర కార్యాలయానికి చేరిన పంచాయతీ**
- **రాజధాని ప్రాంతంలో సీఐ విధుల్లో లేకపోవడంతో ఎదురవుతున్న సమస్యలు**




**గుంటూరు జిల్లా క్రైం బ్యూరో ( జర్నలిస్ట్ ఫైల్ ):** రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంతంలో అతి కీలకమైన తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు సీఐ పోస్టింగ్‌పై తీవ్ర చర్చ నడుస్తోంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తీసుకుంటున్న నిర్ణయాల్లో భాగంగా మూడు రోజుల కిందట తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు సీఐగా మాతంగి శ్రీనివాసరావును నియమించిన సంగతి తెలిసిందే. ఆ వెంటనే హడావిడిగా ఆయన చార్జి కూడా తీసుకున్నట్లు సమాచారం.

అయితే అప్పటి నుంచి ఆయన స్టేషన్ వైపు రావడం లేదని తెలుస్తోంది. సీఐ మాతంగి నియామకంపై స్థానికంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నట్లు సమాచారం. సదరు సీఐ పై వైసీపీ ముద్ర ఉండటమే దీనికి కారణమని తెలుస్తోంది. అతడి సొంత సోదరుడు వైసీపీ నుంచి సర్పంచ్‌గా ఎన్నికైన విషయం టీడీపీ నాయకులు గుర్తు చేస్తున్నారు. కాగా, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసీపీ ముద్ర ఉన్న అధికారులందరినీ దూరం పెట్టి ప్రజలకు అనుకూలమైన అధికారులను నియమిస్తున్న విషయం విదితమే.

అయితే అత్యంత కీలకమైన రాజధాని ప్రాంతంలోని తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు మాతంగి శ్రీనివాసరావు నియామకమే పోలీసు వర్గాలకు సైతం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇదిలా ఉండగా డ్రగ్స్, గంజాయి పై ఉక్కుపాదం వెరీపుతామంటూ ప్రకటించి ఆ క్రమంగా చర్యలు కఠిన చర్యలు తీసుకుంటున్న కూటమి సర్కారుకు మాతంగిపై ఉన్న అభియోగాలు, ఆరోపణల సంగతి తెలియదా అని టీడీపీ నేతలే ఆశ్చర్యపోతున్నారు. గతంతో సదరు సీఐ గుంటూరు నగర పరిధిలోని లాలాపేట పోలీస్ స్టేషన్‌లో గత ప్రభుత్వ హయాంలో డ్రగ్స్ కేసులోనే వీఆర్‌కు పంపబడిన అధికారికి కీలక పోలీస్ స్టేషన్‌లో సీఐగా పోస్టింగ్ ఎలా వచ్చింది.. దీని వెనుక సూత్రధారి ఎవరు.. అనేది ప్రశ్నార్థకంగా మారింది. అంతేకాక అదే పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యాపార వర్గాల నుంచి 'ఎం టాక్స్' వసూలుచేసేవాడనే ఆరోపణలు కూడా వినిపించాయి. డ్రగ్స్ కేసుకు సంబంధించి నిందితుల్లో అప్పటి ప్రజాప్రతినిధుల బంధువులు, కుటుంబసభ్యులు ఉన్నారన్న ఆరోపణలు వెల్లువెత్తడంతో పాటు వారిని ఈ కేసునుంచి బయటపడేసేందుకు ఈ సీఐ లక్షల్లో వారినుంచి వసూలు చేసేడనే ఆరోపలు వెల్లువెత్తాయి. వీటిపై ప్రాథమిక విచారణ చేపట్టిన అప్పటి పోలీస్ ఉన్నతాధికారులు సదరు సీఐపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం ఉందని నిర్ధారించి సీఐ బాధ్యతలు నుంచి తప్పించి వీఆర్‌కు పంపినట్లు సమాచారం.

కాగా, గత ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రజా ప్రతినిధులకు, నేతలకు అనుకూలంగా వ్యవహరించి తమ పార్టీ నాయకులపై అనుచితంగా వ్యవహరించిన సీఐ మాతంగి శ్రీనివాసరావు తమకు వద్దని తుళ్లూరు ప్రాంత టీడీపీ నేతలు ఇప్పటికే తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ పంచాయతీ టీడీపీ రాష్ట్ర పార్టీ కార్యాలయానికి చేరిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సదరు సీఐ చార్జి తీసుకున్నప్పటికీ విధులకు హాజరు కావడంలేదని గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఏదిఏమైనా నిత్యం ప్రజాప్రతి నిధులు, ఉన్నతాధికారులు సంచరించే విపరీతమైన రద్దీగా ఉండే తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు మూడు రోజులుగా స్టేషన్ అధికారి లేకపోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

## ఐజీ కార్యాలయానికి 'అనారోగ్యం'

- **'దొర వారి భజంత్రీ'పై ఆరోపణల వెల్లువ**
- **సీఐ, ఎస్ఐల బదిలీల్లో చేతివాటం**
- **కీలక నిర్ణయాల్లో తనదైన ముద్ర వేస్తున్న వైనం**
- **సిబ్బందిపై అకారణ వేధింపులు**



**గుంటూరు జిల్లా క్రైం బ్యూరో ( జర్నలిస్ట్ ఫైల్ ):** గుంటూరు పోలీస్ రేంజ్ ఐజీ కార్యాలయంలో భజంత్రీగా పేరొందిన ఒక కీలక అధికారి అజమాయిషీతో రేంజి లోని అధికారులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. పోస్టింగులు, బదిలీలు, సస్పెన్షన్ల ఎత్తివేత, ఇలా ఏ పని కావాలన్నా సదరు అధికారిని ప్రసన్నం చేసుకుంటే సరిపోతుందని మీడియాకు వినపడేలా ఖాకీల గుసగుసలాడుకుంటున్నారు.

దొర వారి వద్దకు వెళ్లే ముందు ఈ భజంత్రీని ప్రసన్నం చేసుకుంటే చాలు అన్నట్లు ఉంది వ్యవహారం అని పలువురు సీఐలు, ఎస్ఐలు అంటున్నారు. ఐజీ కార్యాలయానికి వచ్చే ప్రతి విషయంలోనూ సదరు అధికారి అజమాయిషీ ఉంటుందని బాహాటంగానే చర్చించుకుంటున్నారు. 2009 బ్యాచ్‌కు చెందిన ఈ అధికారి ప్రస్తుతం వీఆర్‌లో ఉన్నా... ఐజీ కార్యాలయంలో ప్రధాన అధికారి వద్ద కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ఉన్నతాధికారి చేయాల్సిన పనులకు సంబంధించి అన్ని విషయాల్లోనూ ఈ భజంత్రీ జోక్యం తప్పనిసరిగా ఉంటోందని పోలీస్ అధికారులే చర్చించుకుంటున్నారు.

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల్లోనూ ప్రక్షాళన మొదలెట్టిన విషయం తెలిసిందే. వివిధ శాఖల్లో భారీగా బదిలీలు, కొత్తగా పోస్టింగులు చేపడుతున్నారు. ఇందులో భాగంగా గుంటూరు రేంజి లోనూ పోలీస్ శాఖలో పోస్టింగులు, బదిలీలు, సస్పెన్షన్ల ఎత్తివేత .. వంటివి భారీగా చేపడుతున్నారు. అంతేకాక గత ప్రభుత్వ కాలంలో ఇబ్బందులు పడిన పలువురు అధికారులకు ఇప్పుడు కీలక స్థానాల్లో పోస్టింగులు ఇస్తున్నారు. అయితే ఇదంతా బయటకు కనిపించేది కాగా.. అంతర్గతంగా గుంటూరు రేంజి పరిధిలోని పోలీస్ అధికారుల పోస్టింగులు, బదిలీల్లో తన మార్క్ కనిపించేలా సదరు అధికారి చక్రం తిప్పుతున్నారు. ప్రస్తుతం గుంటూరు రేంజి ఐజీ.. గతంలో గుంటూరు జిల్లాకు ఎస్పీగా పనిచేసినప్పుడు సదరు అధికారి ఎస్ఐగా ఇక్కడే పనిచేస్తూ ఎస్పీకి దగ్గరయినట్లు సమాచారం. ఆ చనువుతోనే ప్రస్తుతం అతడు వీఆర్‌లో ఉన్నప్పటికీ ఏరికోరి తన దగ్గర పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

కాగా, ఇటీవల గుంటూరుజిల్లా ప్రత్తిపాడు సర్కిల్ కు చెందిన సీఐ, ఎస్ఐలు ఒకే సారి సస్పెండ్ కావడం పోలీస్ వర్గాల్లో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. వీరిని స్థానికంగా జరిగిన ఒక ఫ్లెక్సీ వివాదంపై ఉన్నతాధికారులకు సరైన సమాచారం ఇవ్వలేదనే సాకు చూపించి సస్పెండ్ చేశారు. అయితే దీని వెనుక సదరు భజంత్రీ అధికారి హస్తం ఉందని తెలుస్తోంది. అసలు విషయం ఆరా తీస్తే.. తన అమ్మమ్మగారి ఊరైన పెదగొట్టిపాడు గ్రామం ఉన్న ప్రత్తిపాడు మండలంలో తనకు పోస్టింగ్ ఇప్పించుకునేందుకు సదరు అధికారి ఎత్తుగడ వేసి.. అందులో భాగంగా ఇచ్చిన తప్పుడు సమాచారం వల్లే ఉన్నతాధికారులు ప్రత్తిపాడు సీఐ, ఎస్ఐలపై కఠిన చర్యలు తీసుకున్నారని పోలీస్ శాఖలో అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. అలాగే సస్పెన్షన్ ఎత్తేయించేందుకు ఎస్ఐని సైతం డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం కూటమి అధికారంలోకి వచ్చి నాయకులు, ఉన్నతాధికారులు బిజీబిజీగా ఉన్న సమయంలో సదరు అధికారి తన చేతివాటం ప్రదర్శిస్తున్నాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులతో తనకున్న చనువు, స్థానిక ప్రజా ప్రతినిధులతో తనకున్న పలుకుబడిని బూచిగా చూపి అందినంత పిండుకుంటున్నట్లు వినికిడి. కాగా, ఈ అధికారి చొరవతోనే అత్యంత కీలకమైన రాజధాని ప్రాంతంలోని తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌కు సీఐగా వివాదస్పద వ్యక్తిని బదిలీ చేశారనే ఆరోపణలున్నాయి. ఏది ఏమైనా ఇటువంటి అధికారుల చర్యల వల్ల కూటమి ప్రభుత్వానికి , ఉన్నతాధికారులకు చెడ్డపేరు వచ్చే ప్రమాదముందని, వెంటనే ఇతడి ఆగడాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులు, సిబ్బంది కోరుతుండటం గమనార్హం.

## పోలవరం ప్రాజెక్టుకు అంతర్జాతీయ నిపుణులు

(మొదటి పేజీ తరువాయి)

బృందం శుభవార్తను వినిపించారు..పోలవరం ప్రాజెక్టులో నిర్మించిన డయాఫ్రం వాల్‌పై వరద నీరు ప్రవహించినంత మాత్రాన ఆ కట్టడానికి ఏమీ కాదని ప్రాజెక్టును పరిశీలించిన అంతర్జాతీయ జలవనరుల నిపుణులు తెలిపారు. నీళ్లలో కొంతకాలం ఉంటే దెబ్బతింటుందనే ఆలోచన సరికాదని వ్యాఖ్యానించారు. ప్రాజెక్టులో కీలక కట్టడమైన డయాఫ్రం వాల్ గోదావరి భారీ వరదలకు ధ్వంసం కాగా.. ఇప్పుడు కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలా, పాతదానికే మరమ్మతులు చేసి, కొంతమేర కొత్తది నిర్మించి పాత కట్టడానికి అనుసంధానించాలా అని ఇంజినీర్లు అడగ్గా.. ప్రస్తుతం ఉన్న డయాఫ్రం వాల్‌ను మరమ్మతు చేసుకుంటే సరిపోతుంది కదా అని ఒక నిపుణుడు వ్యాఖ్యానించారు. ఈ డయాఫ్రం వాల్‌కు కొత్త కట్టడం జత చేస్తే ఏమైనా ఇబ్బందులు ఎదురవుతాయా అని మరికొందరు ప్రశ్నించగా అలాంటివేమీ ఉండవనీ స్పష్టం చేశారు. వరద వల్ల డయాఫ్రం వాల్ కు ఎటువంటి ప్రమాదం జరగలేదని, అయిదే ఇసుక, మట్టి ఆ ప్రాంతాన్ని కప్పేయడంతో డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని అనుమానాలు వ్యక్తమయ్యాయయని చెప్పారు.. దయాప్రం వాల్ కి ఇప్పటి వరకూ చిన్న డ్యామేజ్

## విశాఖ సెంట్రల్ జైలును సందర్శించిన హోంమంత్రి అనిత

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా ఈజీ మనీకి అలవాటుపడి గంజాయి సరఫరా చేస్తూ.. 1200 మంది యువకులు పోలీసులకు పట్టుబడ్డారని.. వారంతా ప్రస్తుతం జైలులో శిక్ష అనుభవిస్తున్నారని,, వారిలో చాలా మందికి బెయిల్ వచ్చినప్పటికి షూరిటీ లేకపోవడంతో జైల్లోని మగ్గిపోతున్నట్లు తెలిపారు. అలాగే ఈ విషయంపై హోం సెక్రటరీ తో మాట్లాడి వారిని విడిపించేందుకు ప్రత్యామ్నాయాలు ఏర్పాటు చేస్తామని హోంమంత్రి అని తెలిపారు. అలాగే త్వరలోనే జైల్లలో డి- అడిక్షన్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. గంజాయి, డ్రగ్స్ విషయంలో రాజకీయ జోక్యం ఉండదని.. ఎవరైనా రాజకీయ నేతలు పోలీసులపై ఒత్తిడి చేస్తే తన దృష్టికి తీసుకురావాలని హోంమంత్రి అనిత పోలీసులకు సూచించారు.

## 11 మంది ఐఏఎస్ అధికారులు బదిలీ

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ):** రాష్ట్రంలో 11 మంది ఐఏఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం బదిలీ చేసింది. వారిని వివిధ జిల్లాల కలెక్టర్లుగా నియమించింది. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా స్వప్నిల్ దినకర్‌ను బదిలీ చేసింది. ఇక పార్వతీపురం జిల్లా కలెక్టర్‌గా ఏ శ్యామ్ ప్రసాద్‌ని నియమించింది. అనకాపల్లి జిల్లా కలెక్టర్‌గా కె. విజయ, కోనసీమ జిల్లా కలెక్టర్‌గా మహేష్ కుమార్ , పల్నాడు జిల్లా కలెక్టర్‌గా పి. అరుణ్ బాబు, నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా ఆనంద్, తిరుపతి జిల్లా కలెక్టర్‌గా డి. వెంకటేశ్వర్, అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకురి శ్రీధర్, కడప జిల్లా కలెక్టర్‌గా తోలేటీ శివశంకర్, సత్యసాయి జిల్లా కలెక్టర్‌గా చేతన్, నంద్యాల జిల్లా కలెక్టర్ బి. రాజకుమారి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌గా హరేంధిరా ప్రసాద్‌ను నియమించింది.

ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు రాష్ట్రంలోని నలుగురు సీనియర్ ఐపీఎస్‌లను ఇటీవల బదిలీ చేసింది. ఆ కొద్ది రోజులకే పలువురు ఐఏఎస్ అధికారులను సైతం ఏపీ ప్రభుత్వం బదిలీ చేయడం గమనార్హం. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ఇటీవల కొలువు తీరింది. ఆ క్రమంలో సుపరిపాలన చర్యలకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో పలువురు ఉన్నతాధికారులను బదిలీ చేస్తున్న విషయం విధితమే.

## ఏపీ టెట్ సిలబస్ గురించి అపోహ వద్దు

- **ఫిబ్రవరి 2024 టెట్ సిలబస్ ఆధారంగా పరీక్షకు అభ్యర్థులు సన్నద్ధం కావాలి**
- **పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్ కుమార్**

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాల కోసం మెగా డీఎస్సీ కంటే ముందుగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్ పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా నోటిఫికేషన్, ఇన్ఫర్మేషన్ బులిటెన్, షెడ్యూల్, సిలబస్ తదితర వివరాలు ఇప్పటికే వెబ్ సైట్ నందు అభ్యర్థులకు అందుబాటులో ఉంచినట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీ ఎస్. సురేష్ కుమార్ గారు తెలిపారు. అయితే పాత సిలబస్ ఉంచినట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోందని, ఇది వాస్తవం కాదని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్. సురేష్ కుమార్ తెలిపారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలు పడకుండా ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్షకు నిర్ణయించిన సిలబస్ నే ప్రస్తుత ఉపాధ్యాయ అర్హత పరీక్షకు కూడా నిర్ధారించటం జరిగిందని, దానినే వెబ్ సైట్లో అభ్యర్థులకు అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ సిలబస్ ఆధారంగానే అభ్యర్థులు పరీక్షకు సన్నద్ధం కావాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ గారు ఒక ప్రకటనలో తెలియచేశారు.

## ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



- **ఇవాళ ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన జనసేన ఎంపీలు బాలశౌరి, ఉదయ్ శ్రీనివాస్**
- **పవన్ తో తాను అనేక సంవత్సరాలుగా కలిసి పనిచేస్తున్నానన్న ప్రధాని మోదీ**
- **ప్రధాని ఇవాళ మా ఎంపీలకు చేసిన సూచనలు అమూల్యం అంటూ పవన్ ట్వీట్**

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ):** ఇవాళ ఢిల్లీలో జనసేన ఎంపీలు వల్లభనేని బాలశౌరి, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. దీనిపై ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. "ఇవాళ జనసేన ఎంపీలను కలిశాను. పవన్ కల్యాణ్ గారితో నేను అనేక సంవత్సరాలుగా కలిసి పనిచేస్తున్నాను. ప్రజాసేవ పట్ల ఆయన అనురక్తి, దృఢవైఖరి ఆశ్చర్యం కలిగిస్తుంటాయి. సమాజానికి తన వంతు సేవలు అందించడానికి, దేశ ప్రగతికి తోడ్పాటు అందించడానికి జనసేన పార్టీ కచ్చితంగా ముందుంటుందని నాకు గట్టి నమ్మకం" అని మోదీ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

కాగా, మోదీ ట్వీట్ పై జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వినమ్రంగా స్పందించారు. "జనసేన ఎంపీలు వల్లభనేని బాలశౌరి, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ లను కలిసేందుకు మీ విలువైన సమయం కేటాయించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను ప్రధాని మోదీ గారూ. ప్రజా సేవ దిశగా మా ఎంపీలకు మీరు ఇచ్చిన అమూల్యమైన సూచనల నుంచి మా జనసేన నేతలు, శ్రేణులు, నేను ఎంతో నేర్చుకుంటాం. మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం సర్" అంటూ పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

# తెలంగాణా వార్తలు

## రైతులు ఆత్మహత్యలేనా .... మీ ప్రజాపాలనలో మార్పు : కేటిఆర్




**ఖమ్మం (జర్నలిస్ట్ ఫైల్ ):** ఖమ్మం జిల్లా చింతకాని మండలం పొద్దుటూరులో రైతు భోజడ్ల ప్రభాకర్ సెల్ఫీ వీడియో తీసుకుని సూసైడ్ చేసుకున్న విషయం తెలిసిందే. తన భూమిని కొంత మంది కబ్జా చేశారని ఎస్ఐ, ఎమ్మార్వోకి ఫిర్యాదు చేసినా స్పందించలేదని సెల్ఫీ వీడియోలో రైతు తెలిపాడు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీం భట్టి స్పందించి తమ ఫ్యామిలీకి న్యాయం చేయాలని రైతు ప్రాణాలు విడిచాడు. ఇక ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించగా.. తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. తెలంగాణలో రైతుల దుస్థితి.. కాంగ్రెస్ ప్రవేశపెట్టి 'మార్పు' ఇదే అంటూ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌కు రైతు సెల్ఫీ వీడియో ట్యాగ్ చేశారు.

## బీఆర్ఎస్ పదేళ్ళలో అరాచక పాలన



**హైదరాబాద్(జర్నలిస్ట్ ఫైల్ ):** పదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో అరాచకపు పాలన సాగిందని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కనీసం మంత్రులకు సైతం అపాయింట్ మెంట్ ఇవ్వకుండా పాలన సాగించారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాన్య ప్రజలకు సైతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుబాటులో ఉంటూ వారి సమస్యలు వింటూ పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. కేటీఆర్ దేవుడు నోరు ఇచ్చాడు కదా అని ఇష్టానుసారంగా మాట్లాడితే కుదరదు.. ఊరుకోమన్నారు. తాము ఎవ్వరినీ పార్టీలు మారమని ప్రోత్సహించలేదు, వారే వచ్చి స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారన్నారు. జగిత్యాలలో జరిగిన బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన కాంగ్రెస్ పార్టీ పైన కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు ఇచ్చిన హామీల్లో ఎన్నింటిని అమలు చేశారో కేటీఆర్ చేప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, నాయకులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, సింహారాజు ప్రసాద్ జక్కు రవి, మురళి, అసెట్టి శ్రీనివాస్, జె సుముక్, వొజ్జల లక్ష్మణ్, అప్పం తిరుపతి, గాజు సాగర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇక్కడ కాలు పెట్టాలంటేే.. వెన్నులో వణుకు పుట్టాలి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్(జర్నలిస్ట్ ఫైల్ ):** గంజాయి మత్తులో నేరాలు అధికంగా జరుగుతున్నాయని అభిప్రాయ పడ్డారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . వాటిని అరికట్టేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పోలీస్ లను కోరారు.. . నేరాలు అరికట్టేందుకు కృషి చేసిన అధికారులకు ప్రత్యేక గుర్తింపునిస్తామని హామీ ఇచ్చారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన నేడు టిజి న్యాబ్, సైబర్ కంట్రోల్ వాహనాలను లాంచనంగా ప్రారంభించారు.. అనంతరం నార్కొటిక్ బ్యూరో ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను తిలకించారు. అనంతరం పోలీస్ ఉన్నతాదికారులతో మాట్లాడుతూ, డ్రగ్స్, సైబర్ క్రైమ్ సమాజాన్ని పట్టి పీడిస్తున్నాయని తెలిపారు. మీడియా కూడా వీటిపై ఫోకస్ పెంచాలని రిక్వెస్ట్ చేశారు.
తెలంగాణ లో నేరస్తులు కాలు పెట్టాలంటే.. వెన్నులో వణుకు పుట్టాలని అన్నారు.. సామాజిక నేరగాళ్లను తరిమి కొట్టాలని పిలుపు ఇచ్చారు రేవంత్.. ఇది సామాజిక చైతన్య ఉద్యమాల గడ్డ అని అంటూ తెలంగాణ ప్రజలు దేనికీ బానిసలు కావొద్దని హితవు పలికారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాల ద్వారా సమాజం సర్వ నాశనమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**మీరు ఎంతో తీసుకుంటున్నారు.. మాకు కొంత ఇవ్వండి.**

మర్డర్, రేప్ తీవ్రమైన నేరాలని ఇప్పుడు వాటికి తోడు సైబర్ నేరాలు, డ్రగ్స్ పెను సవాళ్లు గా మారాయన్నారు ముఖ్యమంత్రి. డ్రగ్స్ నియంత్రణ కోసం చిరంజీవి వీడియో సందేశం పంపారని.. డ్రగ్స్ నియంత్రణకు అలాంటి వాళ్లు చాలా మంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజం నుంచి ఎంతో తీసుకుంటున్న సినిమా వాళ్లు తిరిగి కొంతైనా ఇవ్వాల్సిందే అని రేవంత్ రెడ్డి అన్నారు. సమాజాన్ని కాపాడే బాధ్యత సినీ ఇండస్ట్రీపై ఉందని తెలిపారు. థియేటర్లలో డ్రగ్స్ నియంత్రణ కోసం ఉచితంగా వీడియో ప్రదర్శించాలన్నారు. అలాగే సందేశాత్మకంగా ఉండే వీడియోలు దర్శకులు తీ-యాలని కోరారు. ప్రతి ప్రతి సినిమాకు ముందు 2ని. అవగాహన వీడియో తప్పనిసరిగా ప్రదర్శించాలని ఎగ్జిబిటర్స్ కోరారు రేవంత్.

## రేవంత్ పాలనలో స్థానిక సంస్థల నిర్వీర్యం : హరీశ్ రావు



**హైదరాబాద్:** స్థానిక సంస్థలను ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. మలేరియా, డెంగీ వైరల్ జ్వరాలు ప్రభలితే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. తెలంగాణ భవన్ లో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, స్థానిక సంస్థలకు ఎన్నికలు పెట్టే ఆలోచన ప్రభుత్వానికి లేదని ఎద్దేవా చేశారు. సర్పంచుల టర్మ్ ముగిసిందని, జిల్లా పరిషత్ కాలం ముగిస్తోందని.. అయినా ఎన్నికలు నిర్వహించడం లేదని కాంగ్రెస్ సర్కారుపై సీరియస్ అయ్యారు. స్థానిక సంస్థలకు ఎన్నికల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. నాడు 87 ట్రాక్టర్లు పంచాయతీల్లో ఉంటే నేడు 12,769 ట్రాక్టర్లు ఉన్నాయన్నారు. దీన్ దయాల్, సంసద్ ఆదర్శ యోజన అవార్డులు తెలంగాణకు వచ్చాయని గుర్తు చేశారు.

**ఏడు నెలల కాలంలో ఒక్క పైసా ఇచ్చారా..**

గ్రామాలను తమ ప్రభుత్వ హయాంలో చాలా అభివృద్ధి చేశామన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. 7 నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామాలను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. 7 నెలల్లో గ్రామాలకు 7 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇచ్చిందని.. దేశానికి ఆదర్శంగా తెలంగాణ గ్రామాలను కేసీఆర్ నిలిపారన్నారు. బీఆర్ఎస్ హయాంలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి నిధులకు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. పల్లె, పట్టణ ప్రగతి కోసం రూ. 20 వేల కోట్లు ఖర్చు చేశామని గుర్తు చేశారు. ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు కూడా జీతం ఖమ్మంలో రైతు ప్రభాకర్ ఆత్మహత్య చేసుకుని చనిపోయారని.. వీడియో చూస్తే కన్నీళ్లు వస్తున్నాయని ఉద్వేగ్నానికి లోనయ్యారు. కాంగ్రెస్సే రైతు ఆత్మహత్యకు కారణమని ఆరోపించారు. చనిపోయిన రైతు సీఎం రేవంత్ రెడ్డి పేరు ప్రస్తావించారని.. బాధ్యులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**రేవంత్ జీ.. ఏడు మండలాలు, సీలేరు తీసుకురండి.**

ఏపీ సీఎం చంద్రబాబుతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడి తెలంగాణకు చెందిన 7 మండలాలు, లోయర్ సీలేరు మనకు వచ్చేలా చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు కోరారు.. రాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్ళలో 7 మండలాలు, లోయర్ సీలేరు ఏపీలో కలిపారని గుర్తు చేశారు. కేసీఆర్ నాడు తీవ్రంగా స్పందించి, నిరసన తెలిపారన్నారు. బిల్లు పెట్టింది బీజేపీ, మద్దతు ఇచ్చింది కాంగ్రెస్ అని పేర్కొన్నారు. తాజాగా ఇప్పుడు మీ సహచరుడు చంద్రబాబు మీదనే ఎన్డీయే ప్రభుత్వం ఆధారపడిందని.. చంద్రబాబు మీద ఒత్తిడి చేసి 7 మండలాలు, లోయర్ సీలేరు మనకు వచ్చేలా చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఆ తర్వాత విభజన హామీల గురించి మాట్లాడాలని డిమాండ్ చేశారు.

**ఆ రైతు కుటుంబానికి రూ. 25 లక్షలు నష్ట పరిహారం ఇవ్వండి**

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన పాపానికి రైతు ప్రభాకర్ ఆత్మహత్య చేసుకుని ఖమ్మంలో చనిపోయారన్నారు హరీశ్ రావు. కండ్ల ముందే ప్రాణాలు కోల్పోయిన రైతు ఆత్మహత్య బాధాకరమని,. వీడియో చూస్తే కన్నీళ్లు వస్తున్నాయన్నారు.. ప్రభాకర్ కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## వైఎస్ఆర్ జయంతి ... రేవంత్, భట్టిలకు షర్మిల ఆహ్వానం

**హైదరాబాద్(జర్నలిస్ట్ ఫైల్ ):** ఉమ్మడి ఏపి మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత , దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను ఆయన కుమార్తె షర్మిల నిర్వహించనున్నారు.. ఈ నెల ఎనిమిదో తేదిన జరిగే ఈ కార్యక్రమానికి రావాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఆమె ఆహ్వానించారు.. నేటి ఉదయం ఆమె సిఎం, డిప్యూటీ సిఎంల ఇంటికి వెళ్లి స్వయంగా ఆహ్వాన పత్రాలు అందజేశారు..

## యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం హర్షణీయం: నీలం మధు



**హైదరాబాద్(జర్నలిస్ట్ ఫైల్ ) :** ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వయం ఉపాధిని ఎంచుకొని వ్యాపార రంగంలోకి ప్రవేశించడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.
మంగళవారం గుమ్మడిదల మండల కేంద్రంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ఆంజనేయులు, సుధాకర్ ఏర్పాటు చేసిన టీ టైం షాప్ ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.
ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం ద్వారా తమ సొంత కాళ్లపై తాము నిలబడడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ప్రారంభించిన ఈ వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో తిరుమలవాస్, బాల్ రాజ్, మల్లేష్, గోపాల్, మహేష్, శ్రీనివాస్, బిక్షపతి రెడ్డి, యాదగిరి, నాగరాజు, వెంకటేశ్, సురేష్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తధితరులు పాల్గొన్నారు.


## బాలికపై లైంగిక దాడికి యత్నం.. వృద్ధుడికి దేహశుద్ధి

**హైదరాబాద్(జర్నలిస్ట్ ఫైల్ ):** అభం శుభం తెలియని ఎనిమిదేళ్ల చిన్నారిపై 65ఏళ్ల వృద్ధుడు లైంగిక దాడికి యత్నించిన సంఘటన పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఓ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి వృద్ధుడు అదే గ్రామానికి చెందిన 8 ఏళ్ల బాలికపై గ్రామంలో ఉన్న ప్రభుత్వ మరుగుదొడ్ల లోపల లైంగిక దాడికి యత్నించాడు.
అది గమనించిన గ్రామస్తులు వృద్ధునికి దేహశుద్ధి చేసి బాలిక తల్లిదండ్రులకు విషయం తెలియజేశారు. బాలిక కుటుంబ సభ్యులు ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పెద్దపెల్లి జిల్లాలో సంఘటనపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## చంద్రబాబు, రేవంత్ రెడ్డిల కీలక సమావేశానికి ఏర్పాట్లు

**హైదరాబాద్(జర్నలిస్ట్ ఫైల్ ) :** ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఈ నెల 6న హైదరాబాద్‌లో జరగనుంది. చంద్రబాబు, రేవంత్ రెడ్డి సమావేశానికి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. సమావేశంలో చర్చించాల్సిన అజెండాను తెలంగాణ ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ఈ నెల ఆరో తేదీన జరిగే సమావేశానికి ఏర్పాట్లు చేయాలని అధికార యంత్రాంగాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని తెలుస్తోంది. మంత్రులు, ఉన్నతాధికారులతో ఈ విషయమై సీఎం చర్చించనున్నారు.
రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయింది. అయినప్పటికీ పలు అంశాలు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి. పునర్విభజన చట్టంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో ఉన్న ఆర్టీసీ, రాష్ట్ర ఆర్థిక సంఘం తదితర 23 కార్పోరేషన్ల ఆస్తులపై ఏపీ, తెలంగాణ మధ్య ఏకాభిప్రాయం కుదరవలసి ఉంది.
పదో షెడ్యూల్‌లోని తెలుగు అకాడమీ, అంబేద్కర్, తెలుగు యూనివర్సిటీ వంటి 30 సంస్థల ఆస్తులు, సేవలపై కూడా భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.
రాజ్ భవన్, హైకోర్టు, లోకాయుక్త, కార్మిక సంక్షేమ నిధి, వాణిజ్య పన్నులు, విద్యుత్ సంస్థల బకాయిలపై వివాదాలు కొనసాగుతున్నాయి.
వివిధ అంశాలపై కేంద్ర హోంశాఖ ఇరు రాష్ట్రాలతో పలుమార్లు ఉమ్మడి సమావేశం నిర్వహించింది. అయినప్పటికీ పరిష్కారం కాలేదు.

## జులై నెలలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం



**న్యూఢిల్లీ :** జులై నెలలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందనిభారత వాతావరణ శాఖ (ఐఎండి) మంగళవారం ప్రకటించింది. షెడ్యూల్ కన్నా ఆరు రోజుల ముందుగానే నైరుతి రుతుపవనాలు దేశవ్యాప్తంగా విస్తరించాయని తెలిపింది. రాజస్థాన్, హర్యానా, పంజాబ్‌లోని మిగిలిన ప్రాంతాల్లో నేడు విస్తరించనున్నట్లు తెలిపింది. సాధారణంగా జులై 8 నాటికి నైరుతి రుతుపవనాలు దేశవ్యాప్తంగా విస్తరిస్తాయని, కానీ ఈ ఏడాది జులై 2 నాటికే దేశం మొత్తాన్ని కవర్ చేసినట్లు ఓ ప్రకటనలో తెలిపింది.
జూన్ 11 నుండి 27 వరకు దేశంలో 16 రోజులు సాధారణం కంటే తక్కువ వర్షపాతం రికార్డైంది. మొత్తంగా జూన్‌లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతానికి దారితీసింది. జూన్ నెలలో సాధారణ వర్షపాతం 165.3 మి.మీ కాగా, కేవలం 147.2 మి.మీ వర్షపాతం మాత్రమే నమోదైంది. ఇది 2001 నుండి ఏడవ అతి తక్కువ వర్షపాతం కావడం గమనార్హం. దేశంలో నాలుగు నెలల వర్షాకాల సమయంలో మొత్తం 87 సెం.మీ వర్షపాతంలో జూన్‌నెల 15 శాతం మాత్రమే ఉన్నట్లు ఐఎండి తెలిపింది.
ఈ ఏడాది రుతుపవనాలు రెండు నుండి ఆరు రోజుల ముందుగానే మే 30న కేరళ, ఈశాన్య ప్రాంతాలను తాకినట్లు వెల్లడించింది. ఇవి సాధారణంగా మహారాష్ట్ర వరకు వేగంగా విస్తరించినప్పటికీ.. పశ్చిమబెంగాల్, ఒడిశా, జార?ండ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ మరియు యుపిలలో ప్రవేశించేందుకు కొంతమేర మందగించాయి. అదే సమయంలో వాయువ్య భారతదేశంలో వడగాల్పులపై తీవ్ర ప్రభావం చూపాయి.

## నీట్ పిజి : జులై నెలలో పరీక్షలు ..

**న్యూఢిల్లీ :** పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులలో ప్రవేశం కోసం నీట్ పిజి పరీక్షను ఈ నెలలో నిర్వహించనున్నట్లు సంబంధిత వర్గాలు మంగళవారం తెలిపాయి. రెండు గంటల ముందు ప్రశ్నాపత్రాన్ని రూపొందించనున్నట్లు వెల్లడించాయి. సైబర్‌క్రైమ్ వ్యతిరేక సంస్థ అధికారులు నేడు హెూం మంత్రిత్వ శాఖతో భేటీ అయినట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి.
నీట్ ప్రశ్నాపత్రాల లీక్, అక్రమాలతో దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవడంతో షెడ్యూల్ ప్రకారం.. జూన్ 23న నిర్వహించాల్సిన నీట్ పిజి పరీక్షలను కేంద్ర ప్రభుత్వం వాయిదావేసిన సంగతి తెలిసిందే. వైద్య విద్యార్థుల కోసం నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ నిర్వహించే నీట్ పిజి పరీక్షల పటిష్టతను క్షుణ్ణంగా పరిశీలిస్తామని ప్రకటించింది.

## అదే మా మంత్రం.. ప్రధాని మోదీ ప్రసంగంలోకి కీ-పాయింట్స్



**న్యూఢిల్లీ :** అందరికీ న్యాయం అందించడమే తమ మంత్రమని.. ఎవరినీ బుజ్జగించబోమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు పరిపక్వతతో కూడిన తీర్పు ఇచ్చారని.. దేశ ప్రజలంతా తమవైపే ఉన్నారని అన్నారు. అబద్ధాలతో మభ్యపెట్టాలని చూసిన వారిని ప్రజలు ఓడించారన్నారు. పదేళ్ల పాలన చూసి తమకు మరోసారి అవకాశం ఇచ్చారన్నారు. గత పదేళ్ల ప్రభుత్వంలో 25 కోట్ల మంది పేదలకు దారిద్ర్యం నుంచి విముక్తి కల్పించామని అన్నారు. అవినీతిరహిత పాలన అందించామని మోదీ చెప్పారు. లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై ప్రసంగం సందర్భంగా మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇవాళ ప్రపంచమంతా భారత్‌వైపు చూస్తోందని.. ప్రపంచ దేశాల్లో భారత ప్రతిష్ట, గౌరవం పెరిగాయని ప్రధాని మోదీ తెలిపారు. 'భారత్ ప్రథమ్' అనే తమ విధానాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని.. ఏ కార్యక్రమం చేపట్టినా 'భారత్ ప్రథమ్' కేంద్రంగానే నడుచుకుంటామని హామీ ఇచ్చారు. తాము ప్రవేశపెట్టిన పథకాలు అట్టడుగు వర్గాలకు చేరాలనేదే తమ విధానమని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం మారుమూల సామాన్యులకూ చేరుతున్నాయన్నారు. 140 కోట్ల ప్రజలకు సేవ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. వికసిత్ భారత్ దిశగా తమ సంకల్పంలో ఎలాంటి మార్పు ఉండదని.. వికసిత్ భారత్ సాధించేవరకు తాము పగులూరాత్రి కృషి చేస్తామని వెల్లడించారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని చెప్పారు. దేశాభివృద్ధితోనే అన్ని పనులు జరుగుతాయని.. భావితరాలకు గొప్ప భవిష్యత్తు ఉంటుందని ప్రధాని మోదీ అన్నారు. తమ పాలనలో పట్టణాలు, నగరాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. గతంలో గ్యాస్ కనెక్షన్ కోసం ఎంపీల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడది లేదని పేర్కొన్నారు. 2014కి ముందు పేదలకు రేషన్ బియ్యం దొరకడం కష్టంగానే ఉండేదని విమర్శించారు. తమ హయాంలో మాత్రం దేశంలో అనేక మార్పులొచ్చాయన్నారు. 370 ఆర్టికల్ తొలగించాక జమ్మూకశ్మీర్‌లో రాళ్ల దాడులు తగ్గిపోయాయని అన్నారు. తాము వచ్చాక మేము వచ్చాక తప్పుపట్టిన చట్టాలను రద్దు చేశామని.. ఆర్థిక వ్యవస్థను పదో స్థానం నుంచి ఐదో స్థానానికి తీసుకొచ్చామని మోదీ చెప్పుకొచ్చారు

## 80 సీట్లు గెలిచినా ఈవీఎంలను నమ్మం: అఖిలేష్



**న్యూఢిల్లీ:** పార్లమెంటులో ఈవీఎంల అంశం మరోసారి ప్రస్తావనకు వచ్చింది. ఈవీఎంల విశ్వసనీయతను సమాజ్‌వాదీ పార్టీ చీఫ్, కన్నౌజ్ ఎంపీ అఖిలేష్ యాదవ్ లోక్‌సభలో మంగళవారం ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్‌లో తమ పార్టీ 80 సీట్లు గెలిచినా సరే తాను ఈవీఎంలను నమ్మేది లేదని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు చేసినప్పటికీ ప్రభుత్వం, కమిషన్ కొందరి వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరించినట్లు ఆయన ఆరోపించారు. అయితే ఆ వివరాల్లోకి తాను వెళ్లదలచుకోలేదని చెప్పారు. ఈవీఎంల అంశం తెరమరుగు కాలేదని, సమాజ్‌వాదీ పార్టీ దీనిపై పట్టుబడుతూనే ఉంటుందని అన్నారు.
పరీక్షా పత్రాల లీకేజీ వ్యవహారంపై కూడా అఖిలేష్ విమర్శనాస్త్రాలు సంధించారు. పేపర్ లీక్‌లు ఎందుకు జరుగుతున్నాయి? ప్రభుత్వమే ఆ పని చేస్తోంది. యువతకు ఉద్యోగాలు ఇవ్వడం ఇష్టం లేకపోవడమే ఇందుకు కారణం" అని అఖిలేష్ విమర్శించారు. ఫైజాబాద్‌లో బీజేపీ ఓటమిని ప్రస్తావిస్తూ, బహుశా అది రాముడి అభిమతం కావచ్చని అన్నారు. రాముడు ఏది ప్లాన్ చేస్తే అదే జరుగుతుందని వ్యాఖ్యానించారు. అయోధ్యలో విజయాన్ని పరిపక్వ భారతీయ ఓటర్ల ప్రజాస్వామిక విజయంగా ఆయన అభివర్ణించారు. లోక్‌సభలో అఖిలేష్ ప్రసంగిస్తున్న సమయంలో ఫైజాబాద్ ఎంపీ, సమాజ్‌వాదీ పార్టీ నేత అవదేష్ కుమార్ ఆయన పక్కనే కూర్చున్నారు.

**నేను కూడా సైనిక స్కూలులో చదివా..**

అగ్నిపథ్ పథకంపై కూడా అఖిలేష్ విమర్శలు ఎక్కుపెట్టారు. తాను కూడా మిలటరీ స్కూలులో చదవానని, అగ్నివీర్ పథకంపై అనేక మంది అధికారులను కలిసానని, మన ఆర్మీని ఈ పథకం పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని వారు తనతో చెప్పారని తెలిపారు. ఈ పథకాన్ని కేంద్రం రద్దు చేయకుంటే తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ పథకాన్ని తొలగిస్తుందని అఖిలేష్ స్పష్టం చేశారు.

# జాతీయ వార్తలు

## డిసిడబ్ల్యుని కాపాడాలని కేజ్రీవాల్‌కు స్వాతిమలివాల్ లేఖ




**న్యూఢిల్లీ :** ఆప్ రాజ్యసభ ఎంపి స్వాతిమలివాల్ డిసిడబ్ల్యు (ఢిల్లీ కమిషన్ ఫర్ వుమెన్)ని కాపాడాలంటూ ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఆమె లేఖ రాశారు. ఈ లేఖలో డిసిడబ్ల్యు ఎదుర్కొంటున్న సవాళ్లను స్వాతి లేఖలో ఎత్తిచూపారు. తాను డిసిడబ్ల్యు ఛైర్‌పర్సన్ పదవి నుంచి తప్పుకున్నప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం దాన్ని నాశనం చేస్తోందని ఆమె మండిపడింది. 'నా రాజీనామా తర్వాత కమిషన్‌కు జరిగిన అన్యాయం నన్ను చాలా నిరుత్సాహపరిచింది. 181 మహిళా హెల్ప్‌లైన్‌ను స్వాధీనం చేసుకోవడం, కమిషన్‌కు నిధుల నిలిపివేత, బడ్జెట్‌లో కోత విధించడం, సిబ్బందిని తొలగించడం.. నాయకత్వ పదవులు ఖాళీలు వంటివి కమిషన్ ఎదుర్కొంటున్న కొన్ని సవాళ్లు. రేప్ క్యాపిటల్ ఆఫ్ ది వరల్డ్‌గా పేరొందిన నగరానికి ముఖ్యమంత్రిగా ఉన్న మీరు (కేజ్రీవాల్) మహిళలు, బాలికలకు రక్షణ కల్పించే వ్యవస్థలను రక్షించడం చాలా కీలకం. సిఎం మంత్రులు తక్షణమే జోక్యం చేసుకుని రాజధాని మహిళలు, పిల్లలను ఆదుకోవాలని మిమ్మల్ని వేడుకుంటున్నాను.' అని ఆమె ఆ లేఖలో పేర్కొన్నారు.

## మతపరమైన వేడుకలో తొక్కిసలాట.. 27 మంది మృతి

**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లోని ఓ మతపరమైన కార్యక్రమంలో తొక్కిసలాట జరగడంతో 27 మంది మరణించారు. హథ్రాస్ జిల్లాలో మంగళవారం ఈ ఘటన చోటు చేసుకుంది. పులారు గ్రామంలోని సత్సంగ్‌లో తొక్కిసలాట జరిగిందని ఇటా సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పేర్కొన్నారు. మృతుల్లో 23 మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారని అన్నారు. ఒకేసారి పెద్ద సంఖ్యలో గ్రామస్థులు చేరుకోవడం తొక్కిసలాటకు దారితీసిందని అన్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి వుందని చెప్పారు. తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబాలకు యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సానుభూతి ప్రకటించారు. సహాయక చర్యలు చేపట్టాల్సిందిగా జిల్లా అధికారులను ఆదేశించారు.

## మంత్రి గుమ్మడి సంధ్యారాణి ని కలిసిన ఆప్తా నాయకులు



**విజయనగరం (జర్నలిస్ట్ ఫైల్):** గిరిజన సంక్షేమశాఖ మరియు మహిళా సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి ను మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు , ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ( ఆప్తా ) రాష్ట్ర అధ్యక్షులు ఏజీఎస్ గణపతి రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే జి.ఓ.నెం.3 పునరుద్ధరించి ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియమకాల చట్టం ద్వారా శాశ్వత పరిష్కారం చూపుతామని ఆదివాసీలకు హామీ ఇచ్చారని... కావున తక్షణమే జి.ఓ.ఎం.ఎస్.నెం.3 పునరుద్ధరించి, మెగా డియస్సీతో పాటు ప్రత్యేక గిరిజన డియస్సీలు ఐటీడిఏలు ద్వారా ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియ చేపట్టే విధంగా తమరు ఆదివాసీల తరపున ప్రాతినిధ్యం చేసి జీవో నెంబర్ 3 ని పునరుద్ధరించాలని గణపతి రావు కోరడం జరిగింది. ఈ అంశం ముఖ్యమంత్రి గారి దృష్టిలో ఉందని మరోసారి తాను ఆ విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కృషి చేస్తానని మంత్రి గారు హామీ ఇవ్వడం జరిగింది అని గణపతిరావు ఓ ప్రకటనలో తెలియజేశారు.

## స్మార్ట్ ఫోన్ ద్వారా ఇక కరెంట్ బిల్లులు చెల్లింపు



**రాజమహేంద్రవరం (జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) వినియోగదారుల సౌలభ్యం కోసం విద్యుత్ బిల్లులను ఏపీఈపీడీసీఎల్ వెబ్ సైట్, మొబైల్ యాప్ ద్వారా చెల్లించవచ్చని సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పఅథ్వీతేజ్ ఉమ్మడి ఆదేశాలు జారీ చేశారు. ఆర్ బి ఐ మార్గదర్శకాలను అనుసరించి ఇక మీదట ఫోన్ పే, జీ పే, పేటిఎం, ఇతర యూపీఐ యాప్స్ లో విద్యుత్ బిల్లులు చెల్లించేటప్పుడు ఏపీఈపీడీసీఎల్ పేరు కనిపించదు అని చెప్పారు. వినియోగదారులు సంస్థ మొబైల్ యాప్ %ఝుర్వతీఅ జూశీఞవతీ% ని గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసికొని గాని లేదా సంస్థ వెబ్ సైటు %ఞఞఞ.ఖజూఝుర్-వతీఅజూశీఞవతీ.ఎశీఎ% నుంచి గాని బిల్లులు చెల్లించవచ్చని మూర్తి తెలిపారు. ఏపీఈపీడీసీఎల్ మొబైల్ యాప్ లో గానీ లేదా సంస్థ వెబ్ సైటులోగాని బిల్లులు చెల్లించేటప్పుడు వినియోగదారులు తమ ఫోన్ పే, జీ పే, పేటిఎం, ఇతర యూపీఐ యాప్స్ తో పాటు డెబిట్, క్రెడిట్, నెట్ బ్యాంకింగ్, వాల్లెట్స్, కాష్ కార్డ్స్ కూడా వాడుకోవచ్చని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

## వెలిగొండ ఇంటేక్ వెల్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



**ప్రకాశం, వెలిగొండ (జర్నలిస్ట్ ఫైల్):** వెలుగొండ ప్రాజెక్టు పనులు, నిర్వాసితుల సమస్యలపై జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా దృష్టిసారించారు. మంగళవారం వెలిగొండ ఇంటేక్ వెల్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ స్థితిగతులను కలెక్టర్‌కు అధికారులు వివరించారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు ఇక్కడి నుంచే నీటిని పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## డిప్యూటీ సర్వేయర్ సస్పెండ్

**చిత్తూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** చిత్తూరు జిల్లా శాంతిపురం మండల డిప్యూటీ సర్వేయర్ ఎస్.సద్దాం హుస్సేన్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు సస్పెండ్ చేశారు. ఓ రైతు నుంచి సర్వే పని పూర్తి చేయడానికి లక్ష రూపాయలు డిమాండ్ చేశారని డిప్యూటీ సర్వేయర్ పై అభియోగాలు నమోదు చేశారు.. అయితే, రైతు ఫిర్యాదు పై విచారణ జరిపిన అధికారులు.. అది నిజమేనని నిర్ధారణకు వచ్చారు.. దీంతో జాయింట్ కలెక్టర్ అతడిపై సస్పెన్షన్ వేటు వేశారు. మరోవైపు.. గతంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇంటి సర్వే చేయడానికి కూడా లంచం డిమాండ్ చేశాడట. శాంతిపురం మండలం శివపురం వద్ద ఇంటి నిర్మాణానికి.. చంద్రబాబు నాయుడు గతంలో స్థలాన్ని కొనుగోలు చేశారు.. అది వ్యవసాయ భూమి కావడంతో భూవినియోగ మార్పిడి, సబ్ డివిజన్ కోసం.. టీడీపీ నాయకులు దరఖాస్తు చేశారు.. ఈ సమయంలో డిప్యూటీ సర్వేయర్ 1.80 లక్షల రూపాయలు లంచం డిమాండ్ చేశాడని సమాచారం.

గత కుప్పం పర్యటన సమయంలో స్థానిక కుప్పం నేతలు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొచ్చారు. ఆ తర్వాత ఓ రైతు పొలం సర్వే చేయడానికి లంచం డిమాండ్ చేయడం.. ఆ రైతు అధికారులకు ఫిర్యాదు చేయడం.. విచారణలో అది నిజమేనని తేలడంతో.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.. దీంతో చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు డిప్యూటీ సర్వేయర్‌ను సస్పెండ్ చేశారు.

## పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ గా ఐపీఎస్ ఉమేష్ చంద్ర సతీమణి



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో క్రిమినల్స్, ఫ్యాక్షనిస్టు లు, మావోయి స్టులపై ఉక్కు పాదం మోపిన దివంగత ఐపీఎస్,ఆఫీసర్ ఉమేశ్ చంద్ర భార్య నాగరాణి పశ్చిమ గోదావరి.కలెక్టర్ గా నియమితులయ్యారు.

1999 సెప్టెంబరు 4న హైదరాబాదులోని సంజీవరెడ్డి నగర్ ట్రాఫిక్ కూడలి వద్ద నలుగురు నక్సలైట్లు ఉమేశ్ చంద్రను కాల్చి చంపారు. అప్పుడు సీఎంగా ఉన్న చంద్రబాబు ఆయన సేవలకు గౌరవంగా ఆయన భార్య నాగరాణికి డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం ఇచ్చారు. ఆమె పదోన్నతులు పొందుతూ తాజాగా పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు.

## పోలీసులపై మంత్రి భార్య దురుసు ప్రవర్తన - సిఎం చంద్రబాబు ఆగ్రహం

**రాయచోటి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఏపి రవాణా శాఖ మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి భార్య హరితారెడ్డి పోలీసులతో ప్రవర్తించిన తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసులతో ఆమె మాట్లాడిన తీరును సిఎం తప్పుబట్టారు. మంత్రి రామ్‌ప్రసాద్‌తో ఫోన్‌లో మాట్లాడి ఈ అంశంపై వివరణ ఇవ్వాలని కోరారు. అధికారులు, ఉద్యోగుల పట్ల అందరూ గౌరవంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తిస్తే ఉపేక్షించబోనని హెచ్చరించారు. పోలీసుల పట్ల తన భార్య ప్రవర్తనపై విచారం వ్యక్తం చేసిన మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి.. ఇలాంటి పొరపాట్లు మళ్లీ పునరావృతం కాకుండా చూసుకుంటానన్నారు. రాయచోటిలో పోలీసులు తనకూ ఎస్కార్ట్‌గా రావాలంటూ హరితారెడ్డి వారితో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో వారితో దురుసుగా ప్రవర్తించిన తీరుకు



సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలంలో పింఛన్ల పంపిణీకి బయలుదేరిన ఆమె, ఇటీవల ఎన్నికల ఉద్రిక్తతల నేపథ్యంలో పోలీసుల ఎస్కార్ట్ కోసం వేచి చూశారు. రాయచోటి ఎస్సై అరగంట తర్వాత అక్కడికి రావడంతో ఎంతసేపు నిరీక్షించాలంటూ హరిత అసహనం వ్యక్తం చేశారు. కాన్ఫరెన్స్ ఉందని చెప్పడంతో సీఐకి లేని కాన్ఫరెన్స్ మీకెందుకని అసహనం వ్యక్తం చేశారు. మీకు జీతం ప్రభుత్వం ఇస్తుందా లేక వైసిపి నాయకులు ఇస్తున్నారా అని హరితా ఎస్ఐని నిలదీశారు. సారీ చెప్పడంతో ఎందుకు సారీ అంటూ విసుక్కున్నారు. అనం తరం ఆమె పింఛన్ల పంపిణీకి చిన్నమండెం మండలానికి వెళ్లారు. మంత్రి భార్య అసహనం వ్యక్తం చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. దీనిపై వెంటనే మంత్రి కార్యాలయం స్పందించింది పోలీసులు ఆలస్యంగా రావడం వల్లే మంత్రి భార్య అసహనం వ్యక్తం చేశారని, ఏమైనా గొడవలు జరుగుతాయని కారణంతోనే ఎస్కార్ట్ కోసం మంత్రి భార్య వేచి చూశారని వివరణ ఇచ్చారు.

## రెండో అధికార భాష ఉర్దూ కు అవమానం

- రెండు నెలలు కావస్తున్న నేటికీ 7,8,9,10 ఉర్దూ పాఠ్య పుస్తకాలు అందించలేని రాష్ట్ర ప్రభుత్వం
- ఉర్దూ మాధ్యమం పాఠ్యపుస్తకాలు వెంటనే సరఫరా చేయండి- ఆప్ కి ఆవాజ్ డిమాండ్



**కడప ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఆంధ్ర రాష్ట్రంలో రెండో అధికార భాష ఉర్దూ అమల్లో ఉన్నా కూడా పాఠ్యపుస్తకాలు రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలలు కావస్తున్న నేటి వరకు ఉర్దూ పాఠ్యపుస్తకాలు అందించకపోవడం బాధాకరమని ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మక్బూల్ బాషా మంగళవారం ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మక్బుల్ భాషా మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వం రెండో అధికారం భాష ఉర్దూ ను అవమానించారని విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని ఆయన అన్నారు గత ప్రభుత్వం చేసిన తప్పులే విద్యారంగంలో ఈ ప్రభుత్వం చొరవ చూపకపోవడం బాధాకరమన్నారు.విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినటు వంటి నారా లోకేష్ బాబు కు రాష్ట్రంలో ఉర్దూ పాఠశాలలు పునః ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో ఉర్దూ మాధ్యమం పాఠ్యపుస్తకాలు (6వ తరగతి మినహా) 6,7,8,9,10 తరగతి విద్యార్థులకు అందలేదు అని ఆయన అన్నారు.

రాష్ట్ర విద్యాశాఖ వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవలసినదిగా అదేవిధంగా గత సంవ త్సరం 9,10వ తరగతి పాఠ్యపుస్తకాలు మారిపో యాయని ఇప్పటికీ ప్రథమ భాష ఉర్దూకు సంబంధించిన పాత ఉర్దూ పాఠ్యపుస్తకాన్నె సరఫరా చేస్తున్నారు. మిగిలిన అన్ని సబ్జెక్టుల పాఠ్యపుస్తకాలను కొత్తగా తయారు చేసినారు కానీ, ప్రథమ భాష ఉర్దూ పాఠ్య పుస్తకాల్ని తయారు చేయకుండా ఎందుకు పక్కన పెట్టినారో అర్థం కావడం లేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ జోక్యం చేసుకొని ప్రథమ భాష ఉర్దూ పాఠ్యపుస్తకాల్ని కొత్తగా తయారు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## జర్నలిస్టులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే బి.రామాంజనేయులు

- ఎమ్మెల్యేను సత్కరించి గౌరవించుకున్న జర్నలిస్టులు
- చౌడవరం జర్నలిస్టు కాలనీ అభివృద్ధిపై చర్చించిన సభ్యులు



**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ):** జర్నలిస్టులకు అండగా ఉంటానని ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు, ఐఏఎస్ హామీనిచ్చారు. స్థానిక సాయిబాబా రోడ్డులోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం గుంటూరు జర్నలిస్టులు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి పూల బొకే అందించి గౌరవించుకున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని చౌడవరం జర్నలిస్టు కాలనీ సమస్యలు, అభివృద్ధి ప్రతిపాదనలపై జర్నలిస్టు నాయకులు ఎమ్మెల్యేతో చర్చించారు.

ఈ సందర్భంగా జర్నలిస్టు కాలనీ అధ్యక్షుడు పొగర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ 2009లో గుంటూరులోని ప్రముఖ మీడియా జర్నలిస్టులందరికీ రామాంజనేయులు కలెక్టర్‌గా ఉన్నప్పుడే ఇళ్ళపట్టాలు అందించారని ఎమ్మెల్యేకు గుర్తుచేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యే హోదాలో ఆయన్ను కలిసి గౌరవించుకోవడం సంతోషకరమన్నారు. కాలనీ కార్యదర్శి ఎం.మురళీమోహన్ మాట్లాడుతూ చౌడవరం జర్నలిస్టు కాలనీలో ప్రస్తుతం రోడ్లనిర్మాణం, బోర్ల ఏర్పాటు పూర్తయిందని, సైడ్ డ్రైన్ లు, విద్యుత్ పోల్స్ తదితర సౌకర్యాల కల్పనపై ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. చౌడవరం జర్నలిస్టు కాలనీని త్వరలోనే సందర్శిస్తానని, జర్నలిస్టుల అభివృద్ధికి సంబంధించిన అన్ని విషయాలలో తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే రామాంజనేయులు హామీనిచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సీనియర్ జర్నలిస్టులు టీవీ9 నాగరాజు, కార్తీక్ రెడ్డి, మస్తాన్ నాయుడు, సైదావలి, రంగారావు, శిరసనగండ్ల శర్మ, రామకోటేశ్వరరావు, భాషా, ఈటీవి రాజారావు, మేడూరి రాజేంద్రప్రసాద్, ఆంధ్రజ్యోతి రమణ తదితరులు పాల్గొన్నారు

## ఏపి సమగ్రాభివృద్ధికి సహకరించండి

- కేంద్రమంత్రికి చిత్తూరు ఎంపి విజ్ఞప్తి



**తిరుపతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి సహకరించాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పార్లమెంట్ సమావేశాలలో పాల్గొంటున్న ప్రసాద రావు కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల గురించి కేంద్ర మంత్రికి వివరంగా దగ్గుమళ్ళ తెలియచేశారు. ఆంధ్రప్రదేశ్ ను అన్ని విధాల ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో ఎపిలో పరిశ్రమల (ఎం.ఎస్.యం.ఈ.ల) స్థాపన, ఆత్మనిర్భర్ పథకాల అమలుకు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. అనంతరం చిత్తూరు పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ %ొ% తమ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తాము రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ఢిల్లీలో తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నట్లు తెలియజేశారు.

ఈ నేపథ్యంలోనే మంగళవారం కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ ని కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమైన సహాయ, సహకారాలు అందించాలని కోరినట్లు వివరించారు. 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తాను చిత్తూరు పార్లమెంటు ప్రజలకు హామీలు ఇవ్వడం జరిగిందని, వాటి అమల కోసం కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గాన్ని నిరుద్యోగ సమస్య పట్టిపీడిస్తోందని, దీని పరిష్కారానికి పరిశ్రమలు (ఎం.ఎస్.యం.ఈ.ల) స్థాపన, ఆత్మనిర్భర్ పథకాలు దోహదపడ తాయన్నారు. చిత్తూరు పార్లమెంట్ లోని ఏడు నియోజకవర్గాల శాసనసభ్యుల సమన్వయంతో ముందుకు సాగుతూ, అన్ని నియోజకవర్గాల అభ్యున్నతి కోసం పాటుపడతానని ప్రసాద్ రావు చెప్పారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉండి వారికి అండగా ఉంటానన్నారు.

ఎన్నికల ప్రచారంలో తాను చాలా సమస్యలను గుర్తించాలని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు, త్వరలో అధికారులతో సమావేశమై వాటికి పరిష్కార మార్గాలను చూపుతానని ఆయన వెల్లడించారు. ప్రజలు తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా, ప్రజాసేవకు అంకితమవుతానని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు ఉద్ఘాటించారు.

## రోడ్డు ప్రమాదంలో 15 మంది విద్యార్థులకు గాయాలు

- మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించిన మంత్రి నారా లోకేశ్



**కావలి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూల్ బస్సును లారీ డీ కొట్టింది. ప్రమాదంలో క్లీనర్ మృతి చెందగా.. 15 మంది చిన్నారులకు గాయాలయ్యాయి. ఈ ఘటన కావలి వద్ద చోటుచేసుకుంది. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులు, వారి తల్లిదండ్రులను పరామర్శించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు. ప్రమాదం జరిగిన తీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

**మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించా:**

**మంత్రి నారా లోకేశ్** కావలిలో జరిగిన స్కూల్ బస్సు ప్రమాద ఘటన తీవ్ర ఆందోళనకు గురి చేసిందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. "పాఠశాల బస్సును లారీ ఢీకొని క్లీనర్ చనిపోవడం బాధాకరం. గాయపడిన చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించా. పాఠశాల యాజమాన్యాలు బస్సులు సరిగా నిర్వహించాలి. బస్సుల ఫిట్‌నెస్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి" అని అధికారులకు లోకేశ్ సూచించారు

## జగన్ నివాసం వద్ద రోడ్డుపై అడ్డంకులు తొలగింపు

### హర్షం వ్యక్తం చేసిన స్థానిక ప్రజలు



**తాడేపల్లి ( జర్నలిస్ట్ ఫైల్ ):** వైసిపి హయాంలో గుంటూరు జిల్లా తాడేపల్లిలోని మాజీ సిఎం జగన్ నివాసం వద్ద రోడ్డుపై సామాన్యులెవరూ వెళ్లకుండా ఆంక్షలు విధించారు. ఆ మార్గంలోని అడ్డంకులను ఒక్కొక్కటిగా అధికారులు తొలగిస్తున్నారు. తాజాగా, జగన్ నివాసానికి వెళ్లే నాలుగు లైన్ల రహదారిలో రాకపోకలు మరింత సులువుగా జరిగేలా చర్యలు చేపట్టారు. వాహనాలను నిలిపివేయకుండా వెళితే కట్టడి చేసే టైర్ కిల్లర్లు (మేకులతో కూడిన బారికేడ్లు), హైడ్రాలిక్ బుల్లెట్లను క్రేన్‌లను సాయంతో తీసివేశారు. ఇవన్నీ విద్యుత్‌తో పనిచేస్తాయి. వీటితో పాటు రోడ్డుపై వేసిన రెయిన్ ప్రూఫ్ టెంట్లు, ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం వైపున ఉన్న పోలీసు చెక్‌పోస్టును కూడా ఎత్తివేశారు. తొలగించిన సామగ్రిని లారీలో తరలించారు. రోడ్డు వెంట కంటైనర్లు మాత్రం అలాగే ఉన్నాయి.

## జాతీయ రహదారిపై రైతులు ఆందోళన



**పెనుగంచిప్రోలు ( జర్నలిస్ట్ ఫైల్ ):** ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండల పరిధిలోని తోటచర్ల వద్ద రైతులు ఆందోళన నిర్వహించారు. జాతీయ రహదారిపై ఎడ్లబండ్లు అడ్డుగా ఉంచి రైతుల నిరసన తెలిపారు. మండల పరిధిలోని వెంకటాపురం, కొల్లికూల్ల గ్రామాలకు చెందిన 50మంది రైతులు తమకు న్యాయం చేయాలంటూ ఆందోళన నిర్వహించారు. సుమారు గంటకు పైగా రైతుల రోడ్డుపై బైఠాయించడంతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది.

వెంటనే స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ%ొ% కంచికచర్లకు చెందిన మిర్చి వ్యాపారి తమ వద్ద పంటను కొనుగోలు చేసి డబ్బులు చెల్లించకుండా వేధిస్తున్నాడని, దీనిపై పలుమార్లు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా తమకు న్యాయం జరగట్లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రూ.కోటి మేర డబ్బులు రైతులకు వ్యాపారి వద్ద నుండి రావాలని తక్షణం సంబంధిత శాఖ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## గన్నవరం విమానాశ్రయంలో జగన్ కు ఘనస్వాగతం



**గన్నవరం (జర్నలిస్ట్ ఫైల్):** మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ బెంగళూరు పర్యటన ముగించుకుని మంగళవారం సాయంత్రం గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. గన్నవరంలో ఆయనకు వైసీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో పార్టీ శ్రేణులు వైఎస్ జగన్ ను చూడడంతోనే 'సీఎం..సీఎం' అంటూ నినాదాలతో ఎయిర్పోర్టులో హోరెత్తించారు. వైఎస్ జగన్కు స్వాగతం పలికిన వారిలో మాజీ మంత్రులు పేర్ని నాని, మేరుగ నాగార్జున, వెల్లంపల్లి శ్రీనివాస్ ఉన్నారు. ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురాం, అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, సింహాద్రి రమేష్ బాబు, దూలం నాగేశ్వరరావు, కైలే అనిల్, బెజవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు. అనంతరం అక్కడి నుంచి ఆయన నేరుగా తాడేపల్లిలోని తన నివాసానికి వెళ్లనున్నారు. కాగా వారం రోజుల క్రితం బెంగళూరు వెళ్లిన జగన్ తన ప్యాలెస్ లో విశ్రాంతి తీసుకున్నారు. తిరిగి ఇప్పుడు రాష్ట్రానికి చేరుకున్నారు.

## వికలాంగుడి పెన్షన్ కోసం మోటార్ సైకిల్ పై 'నిమ్మల' వినూత్న ప్రయత్నం



పాలకొల్లు ( జర్నలిస్ట్ ఫైల్ ): ప్రజా సమస్యలు తీర్చడంలో పాలకొల్లు ఎమ్మెల్యే, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఎప్పుడు నూతన పంథాయే. సామాన్యుడి సమస్య అనగానే ముందుండే రామానాయుడు సోమవారం పెన్షన్ల పంపిణీలో ప్రజలే దేవుళ్ళు అనేలా కాళ్ళు కడిగి మరీ పెన్షన్ పంపిణీ చేయడం ప్రశంసలు పొందింది. తాజాగా వికలాంగుడి సమస్య పరిష్కారంలో తన పంథాను మరోసారి ఆవిష్కరించారు. పాలకొల్లుకు చెందిన అతనికి 100 శాతం వికలాంగత్వం ఉన్న పెన్షన్ రద్దు కావడంతో మంత్రిని కలిసి ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం తన పెన్షన్ తొలగించిందని గోడు వెళ్లబోసుకున్న దివ్యాంగుడికి మంత్రి నిమ్మల రామానాయుడు భరోసానిచ్చారు. మంగళవారం నీ పెన్షన్నా బాధ్యతంటూ దివ్యాంగుడికి మంత్రి నిమ్మల హామీ ఇవ్వటమే కాక బైక్ పైన ఎక్కించుకుని తీసుకెళ్లారు. ఈ సందర్భంగా నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ రాజకీయ లబ్ది కోసం వలంటరీ వ్యవస్థ లేకపోతే పింఛన్లు పంపిణీ జరగదని వైసీపీ అసత్య ప్రచారంకు టీడీపీ ప్రభుత్వం స్వస్తి పలికిందన్నారు. పింఛన్లు కోసం ఎండల్లో తిరిగి చనిపోయిన 34 మంది మరణానికి జగన్ మోహన్రెడ్డి కారణం అయ్యారన్నారు. పెంచిన పింఛన్లు లబ్ధిదారులకు అందిస్తుంటే వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని చూశానని, గత ప్రభుత్వంలో జగన్ కనీసం దివ్యాంగులకు ఒక్క రూపాయి పింఛన్ పెంచలేదని పేర్కొన్నారు.

జర్నలిస్ట్ ఫైల్
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా..
సంప్రదించండి - 7661805968
అతితక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ,
ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరుమార్పు, లీగల్ ప్రకటనలకు...
సంప్రదించండి - 7416812467

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467